వైభవంగా రథోత్సవం

- పలు గ్రామాల్లో కనులపండువగా రథోత్సవాలు
- మొక్కులు చెల్లించుకున్న భక్తులు

దేవరకద్ర, డిసెంబర్ 26 : మండల కేంద్రంలోని ప్రసన్నాంజనేయస్వామి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం భక్తులు రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ఆఖండ భజనలు, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి రథాన్ని భక్తులు పట్టణంలోని పురవీధుల గుండా లాగారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కనులపండువగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

పాలమూరు : స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న ఆలయ ధర్మకర్త

పాలమూరు, డిసెంబర్ 26 : మహబూబ్‌నగర్ రూరల్ మండలం మన్యంకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం వైభవంగా ఆలయ ధర్మకర్త మధుసూదన్‌కుమార్ నిర్వహించారు. కల్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

తంగిడిలో ఆంజనేయస్వామి..

కృష్ణ, డిసెంబర్ 26 : మండలంలోని తంగిడిలో వెలిసిన ఆంజనేయ స్వామి రథోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో తెల్లవారుజాము నుంచి స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేశారు. సాయంత్రం పుష్పాలు, అభరణాలతో ముస్తాబు చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తజనం మధ్య స్వామివారు రథంపై పురవీధుల్లో ఊరేగారు. జై శ్రీరామ్ నినాదాలతో ఈలయ ప్రాంగాణం మార్మోగింది. వేదపండితుల మంత్రోచ్చరణలు, మేళతాళాలు, మంగళవాయాద్యాల మధ్య భక్తజన సందోహంగా మారింది. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హాజరై స్వామివారికి పూజలు నిర్వహించారు. పీఠాధిపతులతో మహాద్వార ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

మద్దిగట్లలో..

భూత్పూర్, డిసెంబర్ 26 : మండలంలోని మద్దిగట్లలో బత్తిని కాంత్‌రెడ్డి తన భార్య సుకన్యాదేవి స్మారకార్థం నిర్మించిన శ్రీపెద్దమ్మతల్లి ఆలయ ప్రారంభోత్సవ పూజలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామంలోని ఆంజనేయస్వామి, శివాలయం, చెన్నకేశవస్వామి, బ్రహ్మంగారు, బీరప్ప, మల్ల య్య, కోటమైసమ్మ, ఈదమ్మ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు కాంతారెడ్డి తెలిపారు. ఈనెల 27, 28, 29వ తేదీల్లో వివిధ పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

ఘనంగా లింగమయ్య జాతర

మక్తల్, డిసెంబర్ 26 : మక్తల్ మండలం రుద్రసముద్రంలో మంగళవారం లింగమయ్య జాతర వైభవంగా నిర్వహించారు. గ్రామ శివారులో వెలిసిన లింగమయ్య స్వామిని స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు గ్రామస్తులు, పోతరాజులు సంప్రదాయబద్ధంగా స్వామివారిని గ్రామ వీధుల్లో డోలు, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా ఆలయం వరకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి 'బండారు' వేసుకుని స్వామివారికి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

కృష్ణ : రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

లక్ష్మీనర్సింహ ఆలయంలో పూజలు

పాలమూరు, డిసెంబర్ 26 : జిల్లా కేంద్రంలోని సింహగిరి లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి మార్గశిర మాసపౌర్ణమి సందర్భంగా అభిషేకం, ప్రత్యేక అలంకరణ, కళశాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు.

భక్తిశ్రద్ధలతో అంజన్న ఉత్సవాలు

ఊట్కూర్, డిసెంబర్ 26 : మండలంలోని బిజ్వారంలో వ్యాసరాయల మహర్షిచే ప్రతిష్ఠించిన పడమటి అంజన్న ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం స్వామివారికి ఆలయ పూజారి నర్సింహచారి జోషి అభిషేకం, పుష్పాలంకరణ, ఆకుపూజ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

కార్యక్రమంలో స భ్యులు మహేశ్‌గౌడ్, గోవింద్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రామచంద్రయ్యగౌడ్, అరుణ, శేఖర్, రాజప్ప, రామాంజనేయులు, కృష్ణయ్య పాల్గొన్నారు.

దేవరకద్ర : రథాన్ని లాగుతున్న భక్తులు

పాలమూరు : అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

దత్తక్షేత్రంలో ప్రత్యేక పూజలు

మంత్రి సతీమణి పద్మినిని శాలువాతో సన్మానిస్తున్న ఎమ్మెల్యే

మక్తల్, డిసెంబర్ 26 : మక్తల్ మండలం పస్పులలోని వల్లభాపురం కృష్ణానది ఒడ్డున కర్ణాటక పరిధిలో గల కురుమపురం దీవిలో వెలిసిన ఆదిగురువు దత్తాత్రేయస్వామి ఆలయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ సతీమణి పద్మిని, కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. కృష్ణానదిలో పుణ్యస్నానాలను ఆచరించి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, వైద్యారోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ సౌభాగ్యలక్ష్మి, ఆలయ ఈవోలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు ప్రాణేషాచార్య, నాయకులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి మాజీ ఎమ్మెల్యే పూజలు

ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

మక్తల్ టౌన్, డిసెంబర్ 26 : పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మక్తల్ ప్రాంతానికి ఇలవేల్పు అయిన పడమటి అంజన్న బ్రహ్మోత్సవాలు కనుల పండువగా జరగడం ఆనందదాయకమన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారికి మొక్కు తీర్చుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గాల్‌రెడ్డి, అమరేందర్ రెడ్డి, హనుమంతు, ఎల్లారెడ్డి, ఈశ్వర్ యాదవ్, చిన్నహనుమంతు, శంకర్, అశోక్‌గౌడ్, బండారి శేఖర్, ఆనంద్, కృష్ణ ఉన్నారు.

గురువు స్థానం మహోన్నతమైనది

ఎమ్మెల్యేప ర్నికారెడ్డిని సన్మానిస్తున్న మఠం కమిటీ సభ్యులు

నారాయణపేట టౌన్, డిసెంబర్ 26 : గురువు స్థానం మహోన్నతమైనదని, ప్రతిఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. దత్తజయంతి సందర్భంగా పట్టణంలోని అవధూత నరసింహస్వామి మఠంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి డోలారోహణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మఠం కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి జ్ఞాపికతో సత్కరించారు. అంతకుముందు మఠంలో స్వామివారికి అభిషేకం, పాదుకపూజ, యజ్ఞం, డోలారోహణం అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మఠం కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మినీ స్టేడియం, సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేయాలి

నారాయణపేట, డిసెంబర్ 26 : పట్టణంలో మినీ స్టేడియం, సింథటిక్ ట్రాక్ నిర్మించాలని అథ్లెటిక్స్ అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ కోరారు. మంగళవారం క్రీడాకారులతో కలిసి ఎమ్మెల్యే పర్ణికా రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఫుట్‌బాల్ కోచ్ శ్రీలత, అథ్లెటిక్స్ కోచ్ జగదీశ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజమార్గం

మక్తల్ టౌన్, డిసెంబర్ 26 : కక్షలు, తగాదాలకు వెళ్లకుండా రాజీ మార్గంలో వెళ్లి కేసులను పరిష్కరించుకోవాలని మక్తల్ సీఐ రంలాల్ అన్నారు. ఈనెల 30వ తేదీన జిల్లా కోర్టు సముదాయంలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడే కేసులను పరిష్కారం కోసం మంగళవారం మక్తల్ పోలీస్‌స్టేషన్‌లో ఇందుకు సంబంధించి వివరాలను సీఐ తెలిపారు. క్రిమినల్, సివిల్ కేసులతోపాటు భూ తగాదా, చిట్ ఫండ్, రోడ్డు ప్రమాదాలు, వివాహ, కుటుంబ తగాదాలు, ట్రాఫిక్ కేసులు, డ్రంకెన్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ తదితర కేసులను పరిష్కరించుకోవచ్చని వివరించారు.

వాలీబాల్ టోర్నమెంట్‌కు పీయూ జట్టు పయనం

పాలమూరు, డిసెంబర్ 26 : ఆలిండియా సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ పోటీలకు పాలమూరు యూనివర్సిటీ మహిళల వాలీబాల్ జట్టు మంగళవారం రాత్రి బయలుదేరినట్లు పీయూ పీడీ శ్రీనివాసులు తెలిపారు. ఈనెల 27 నుంచి 29వ తేదీ వరకు పద్మావతి మహిళా యూనివర్సిటీలో నిర్వహించనున్న సౌత్‌జోన్ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పీజీ వైస్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య క్రీడాకారులకు ట్రాక్‌సూట్, టీం యూనిఫామ్స్ అందజేశారు. కార్యక్రమంలో వాలీబాల్ కోచ్ చిన్నవీరయ్య, సుచేతన్‌రెడ్డి, గాలెన్న, కతలప్ప(పీఈటీ), చామంతి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాముడి జీవితం ఆదర్శం

నారాయణపేట, డిసెంబర్ 26 : శ్రీరాముడి చరిత్ర అందరికీ ఆదర్శం కావాలని ఆర్ఎస్ఎస్ సీనియర్ నాయకుడు కురుమన్న యాదవ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మహంకాళి మందిరంలో అయోధ్య నుంచి తీసుకువచ్చిన అక్షింతల పంపిణీ కార్యక్రమంపై సమావేశం నిర్వహించి మాట్లాడారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు ప్రస్తుతం పట్టణంలోని గొడుగుగేరి ఆంజనేయస్వామి ఆలయంలో ఉన్నాయని, ఈనెల 30వ తేదీన భాజాభజంత్రీల మధ్య అక్షింతలను పట్టణంలో ఊరేగింపు చేపట్టనున్నట్లు తెలిపారు. జనవరి ఒకటి నుంచి 15 వరకు ఇంటింటికీ అక్షింతలు అందించడం జరుగుతుందన్నారు. సమావేశంలో వెంకట్రాములు, చంద్రకాంత్ యాదవ్, మాజీ కౌన్సిలర్ బాలాజీ మాండ్రే, నాయకులు రఘువీర్‌యాదవ్, జగదీశ్, గో పాల్‌యాదవ్, నవీన్‌కుమార్, వినయ్‌మిత్రయాదవ్, రఘు ఉన్నారు.

ఘనంగా బాక్సింగ్‌డే

జడ్చర్ల, డిసెంబర్ 26 : జడ్చర్ల బేతని ఎంబీ చర్చి యవ్వన కార్యవర్గం ఆధ్వర్యంలో మంగళవారం బాక్సింగ్‌డేను నిర్వహించారు. జడ్చర్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్రిస్టియన్ యువకులు, విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్ వివిధ ఆటల పోటీలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన జట్లకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ముడా డైరెక్టర్ ప్రీతం, పాస్టర్ విలియంబూత్, చైర్మన్ సులేమోన్, కార్యదర్శి తిమ్మోతి, యూత్ అధ్యక్షుడు సందీప్, కార్యదర్శి బన్నిరాజ్, కోశాధికారి బ్రైతి ఉన్నారు.

నేడు ప్రజాపాలనపై సమావేశం

గండీడ్, డిసెంబర్ 26 : మండల కేంద్రంలో బుధవారం ప్రజాపాలనపై అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రూపేందర్‌రెడ్డి తెలిపారు. గండీడ్ మండల కేంద్రంలోని రైతువేదికలో మధ్యాహ్నం 1:30గంటలకు పంచాయతీ కార్యదర్శులకు, అంగన్‌వాడీ, ఆశావర్కర్లకు, గండీడ్, మహ్మదాబాద్ ప్రజాపాలన టీం సభ్యులకు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రజాపాలనపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

- నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, డిసెంబర్ 26 : జిల్లాలో వారం రోజుల పాటు కొనసాగే ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ శ్రీహర్ష సూచించారు. మంగళవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గస్థాయి, మండల, గ్రామ, వార్డుల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ఈనెల 28న కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి, మద్దూర్, గుండుమాల్, కొత్తపల్లి మండలాలు మన జిల్లా పరిధిలోనే ఉన్నాయని, ఆయా మండలాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని తొలిరోజు పెద్ద ఎత్తున చేపట్టాలలని అధికారులను ఆదేశించారు. ఇంటికి ఒకే దరఖాస్తు ఇచ్చి 5 పథకాలకు సంబంధించి ఆధార్‌కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ పత్రాలను తప్పనిసరిగా దరఖాస్తుతో జతపరచాలన్నారు. ఒక్కో దరఖాస్తు పరిశీలనకు 5 నుంచి 7నిమిషాలు పట్టే అవకాశం ఉన్నందునా ప్రజలతో సున్నితంగా మెలగాలని, మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, అన్ని ధ్రువపత్రాలను నిశితంగా పరిశీలించాలన్నారు. ప్రజాపాలన బృందాలు సమయపాలన పాటించాలని, షెడ్యూల్ ప్రకారం గ్రామాలు, వార్డులకు వెళ్లాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించరాదన్నారు. గ్రామాలు, వార్డుల్లో బృందాలకు తోడుగా ఎస్సైలు, పోలీసులను ఏర్పాటు చేయడం జరుగుతుందని, తాసీల్దార్లు, ఎంపీడీవోలు స్థానిక ఎస్సైలతో సమన్వయం చేస్తూ పనిచేయాలన్నారు. సమావేశంలో జెడ్పీ సీఈవో శైలజ, డీఏవో జాన్‌సుధాకర్, డీపీవో మురళి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

మూసాపేట, డిసెంబర్ 26 : మూసాపేట మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 34 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్‌రెడ్డి పంపిణీ చేశారు. మూసాపేట రైతు వేదికలో తాసీల్దార్ బ్రహ్మంగౌడ్, ఆర్ఐ రవి, ఎంపీడీవో స్వరూప లబ్ధిదారులకు గ్రామాల వారీగా చెక్కులను అందజేశారు. అదేవిధంగా మూసాపేట మండలం వేముల గ్రామంలోని, అడ్డాకుల మండలం శాఖాపూర్ గ్రామ శివారు కందూరు స్టేజీ వద్ద ఉన్న శిరిడీ సాయిబాబా మందిరంలో నిర్వహించిన దత్తాజయంతి వేడుక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను త్వరలోనే పూర్తి స్థాయిలో అమలు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మూసాపేట కొమిరెడ్డిపల్లి గ్రామంలోని లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం వద్ద ఎమ్మెల్యే జీఎంఆర్ హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. మండల కేంద్రంలో నిర్వహించిన విజయోత్సవ సభలో ఎమ్మెల్యే జీఎంఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం ఫలికారు. కార్యక్రమం లో మాజీ ఎంపీపీ బగ్గి కృష్ణయ్య, మాజీ జెడ్పీటీసీలు రామన్‌గౌడ్, బాలనర్సింహులు, శెట్టి శేఖర్, ఎంపీటీసీలు సీజీ గోవర్ధన్, సత్యనారాయణ, తాజోద్దీన్ పాల్గొన్నారు.

మూసాపేటలో కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

బైక్‌లు ఢీకొని వ్యక్తి మృతి

కృష్ణ, డిసెంబర్ 26 : రెండు బైకులు ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని చేగుంట సమీపం తెలంగాణ బార్డర్ చెక్‌పోస్ట్ వద్ద చోటుచేసుకున్నది. ఇందుకు సంబంధించి స్థానికుల కథనం ప్రకారం.. కడెచూర్‌కు చెందిన అనిల్(25), మనోహర్(24) సోమవారం అర్ధరాత్రి శక్తినగర్ నుంచి బైక్‌పై వస్తుండగా ఎదురుగా వస్తున్న బైక్ తెలంగాణ బార్డర్ చెక్‌పోస్ట్ వద్ద ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే గాయాలతో రోడ్డుపై పడి ఉన్న అనిల్‌పై నుంచి బూడిద లోడ్‌తో వెళ్తున్న లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మనోహర్‌కు తీవ్ర గాయాలు కాగా చికిత్స కోసం మక్తల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

ఇద్దరిపై కేసు నమోదు

మహ్మదాబాద్, డిసెంబర్ 26 : పొలం సరిహద్దులో పాతిన రాతి కడీలను ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేశ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహ్మదాబాద్‌కు చెందిన సూతరి చెన్నకేశవులుకు గ్రామ శివారులో భూమి ఉంది. కొన్ని రోజులు కిందట కడీలు పాతుకొని ఇనుప కంచె ఏర్పాటు చేశాడు. హన్వాడ మండలం గొండ్యాలకు చెందిన ఫకీరి శ్రీనివాసులు, మహ్మదాబాద్‌కు చెందిన సూతరి వెంకటేశ్‌లు అక్రమంగా పొలంలోకి ప్రవేశించి కడీలను, ఇనుప కంచెను ధ్వంసం చేశారని తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేడు మంత్రి రాజనర్సింహ రాక

మహబూబ్‌నగర్, డిసెంబర్ 26 : వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి రానున్నారు. ఒక రోజు జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం 10:20గంటలకు జిల్లా కేంద్రంలోని రోడ్ల భవనాల శాఖ అతిథిగృహానికి చేరుకొని అధికారులతోపాటు పలువురిని కలిసి పలు అంశాలపై చర్చించనున్నారు. అనంతరం 11గంటలకు జిల్లా అధికారుల సమీకృత కార్యాలయం భవన సముదాయనికి చేరుకొని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.

రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

మహ్మదాబాద్, డిసెంబర్ 26 : వాహనదారులు పెండింగ్ చలానాను రాయితీ రూపంలో చెల్లించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, సద్వినియోగం చేసుకోవాలని మహ్మదాబాద్ ఎస్సై సురేశ్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సులు, తోపుడుబండ్లపై 90శాతం, బైక్‌లు, ఆటోలపై 80శాతం, కార్లు, ట్రక్కులు, భారీ వాహనాలపై 60శాతం రాయితీలను పొంది పెండింగ్ చలాన్లను చెల్లించాలని సూచించారు.

ప్రజాపాలనను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

మహబూబ్‌నగర్, డిసెంబర్ 26 : ఈనెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ అన్నారు. మంగళవారం ఆయన సమీకృత జిల్లా అధికారులకు కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజాపాలన కార్యక్రమంపై నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. దరఖాస్తు ఇచ్చేందుకు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, అవసరమైన సూచనలు, సలహాలను అందించాలని అధికారులకు తెలిపారు. డీఆర్‌డీవో యాదయ్య మాట్లాడుతూ గ్రామసభలు నిర్వహించే గ్రామాల్లో ముందుగానే టాంటాం నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో అదనపు ఎస్పీ రాములు, జెడ్పీసీఈవో జ్యోతి, మండల ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు హాజరయ్యారు.

క్రీడాకారిణిని అభినందించిన చైర్మన్

భూత్పూర్, డిసెంబర్ 26 : మండలంలోని తాటిపర్తి గ్రామానికి చెందిన దర్శపు వెంకటేశ్ కూతురు శిల్ప జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తాటిపర్తి లాంటి మారుమూల గ్రామంలో పుట్టి జడ్చర్ల బీఆర్ఆర్ కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ క్రీడలపై శ్రద్ధ వహించి పాలమూరు యూనివర్సిటి ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికావడం చాలా సంతోషకారమన్నారు. ఈనెల 27వ తేదీన తిరుపతిలోని పద్మావతి యూనివర్సిటి కళాశాల ఆవరణలో జరిగే పోటీలకు విద్యార్థిని బయలు దేరారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, సర్పంచులు వెంకటయ్య, ఆంజనేయులు, శ్రీనూనాయక్, మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, నాయకులు అశోక్‌గౌడ్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

శిల్పను అభినందిస్తున్న మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్

కమ్మేసిన పొగమంచు

నవాబ్‌పేట, డిసెంబర్ 26 : మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం ఉదయం పొగ మంచు కమ్మేయడంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నాలుగైదు రోజులుగా గ్రామాల్లో చలి తీవ్రత అధికమైంది. దీనికి తోడు నవాబ్‌పేట మండల కేంద్రంతోపాటు, యన్మన్‌గండ్ల, రుద్రారం, లింగంపల్లి, కిషన్‌గూడ తదితర గ్రామాల పరిసర ప్రాంతాలన్ని పొగ మంచుతో కప్పెసినట్లు కన్పించాయి. ఉదయం 8గంటల సమయం దాటినా మంచు తగ్గకపోవడంతో రోడ్లపై ప్రయాణించే ప్రయాణికులకు రోడ్డు కనిపించక ఇబ్బందులు పడ్డారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

నారాయణపేటరూరల్, డిసెంబర్ 26 : మండల పరిషత్ సమావేశ మందిరంలో ఈనెల 28న మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వెంకటయ్య మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11గంటలకు నిర్వహించే సమావేశానికి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు హాజరు కావాలన్నారు.

29న మండల సర్వసభ్య సమావేశం

నవాబ్‌పేట, డిసెంబర్ 26 : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 29న ఉదయం 11గంటలకు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీపీ అనంతయ్య తెలిపారు. ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయిలోని అన్ని శాఖల అధికారులు సమావేశానికి హాజరుకావాలని పేర్కొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

నర్వ, డిసెంబర్ 26 : లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై కురుమయ్య సూచించారు. ఈనెల 30న జిల్లా కోర్టు సముదాయంలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ పడే కేసులను పరిష్కారానికి మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Vinjamur Village కి చెందిన Surya S/o B. Raju, aged 22 years, Occ: agriculture, R/o H.No.6-10, Vinjamur Village, Koilkonda Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower/ Property holder,** Raju S/o B. Kesya Naik, aged 41 years, Occ: Agriculture, R/o H.No.6-10, Vinjamur Village, Koilkonda Mandal, Mahabubnagar Dist., **Co-Borrower/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Other then agriculture land i.e., open plot in Sy.No.1042/1/3/1/1/1, total extent 605 Sq.yards, (0.07 gts) situated within the limits of Vinjamur Village, Koilkonda Mandal, Mahabubnagar Dist. **Bounded by: East:** 12 ft. Road **West:** Land of Vunnamma, **North:** Land of Balakistaiah, **South:** Patharla gadda thanda.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Sallonipally Village కి చెందిన Ippali Keshavulu S/o Ippali Ramulu, aged 36 years, Occ: Agriculture, R/o H.No.2-72, Sallonipally Village, Hanwada Mandal, Mahabubnagar Dist. **Applicant / Borrower** నా క